ప్రభుత్వ భూమి కాజేసేందుకు యత్నం!

- దామరచర్లలోని ప్రభుత్వ భూమిలో వెలిసిన అక్రమ వెంచర్
- గ్రామస్తుల ఫిర్యాదుతో హద్దురాళ్లు తొలగించిన అధికారులు

మిర్యాలగూడ: ప్రభుత్వ భూముల రక్షణకు ఎన్ని చట్టాలు వచ్చినా అక్రమార్కులకు చుట్టంగా మారుతున్నాయి. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుండడం.. రాజకీయ పార్టీల నేతల అండగా ఉంటుండడంతో కబ్జాదారులు రెచ్చిపోతూ ప్రభుత్వ భూములను యథేచ్ఛగా ఆక్రమిస్తున్నారు. ఫలితంగా కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నాయి. ఈ ఆక్రమణల పర్వం మిర్యాలగూడ డివిజన్‌లో నిత్యం ఎక్కడో ఒకచోట వెలుగులోకి వస్తూనే ఉంది.

దామరచర్లలో ప్రభుత్వం భూమిలో వెంచర్

దామరచర్ల మండల శివారులోని 735 సర్వే నంబర్‌లో 36.06 ఎకరాలు ప్రభుత్వ భూమి కలిగి ఉంది. కొన్నేళ్ల క్రితం దీనిలోని 13 ఎకరాల భూమిని స్వాతంత్ర్య సమరయోధుల పేరిట కొందరు అక్రమ పట్టాలు సృష్టించి స్వాహా చేసేందుకు కొందరు ఆక్రమణదారులు యత్నించారు. దీంతో అప్పట్లో జరిగిన విచారణలో స్వాతంత్ర్య సమరయోధులు నకిలీ అని తేలడంతో సంబంధిత అధికారులు పట్టాలను రద్దు చేశారు. అయినా ఆ భూమి మీద ఆశ వదులుకోని అక్రమార్కులు ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే సుమారు 5 ఎకరాల భూమిలో వెంచర్ చేసి హద్దురాళ్లను ఏర్పాటు చేశారు. దీంతో ఇటీవల గ్రామానికి చెందిన కొందరు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన అధికారులు రంగంలోకి దిగి వెంచర్‌ను సందర్శించి హద్దురాళ్లను తొలగించాలని ఆదేశించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేకు దామరచర్ల గ్రామ పంచాయతీ, రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమిలోని సదరు వెంచర్‌లో హద్దురాళ్లను పూర్తిగా తొలగించారు. ఇలాంటి ఆక్రమణలో మిర్యాలగూడ డివిజన్ పరిధిలో నిత్యం కొనసాగుతున్నాయి. అయితే కోట్లాది రూపాయల విలువైన భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడి వాటిని పేదలకు పంచాలని, లేదంటే ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



హద్దురాళ్లను తొలగిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదు. సర్వే నంబర్ 735లో 36.06ఎకరాల్లో ప్రభుత్వ భూమి ఉంది. దాంట్లో అక్రమ వెంచర్ వెలిసిందన్న సమాచారం మేరకు వెంటనే స్పందించి చర్యలు తీసుకున్నాం.

– జవహర్‌లాల్, తహసీల్దార్, దామరచర్ల

హద్దురాళ్లు తొలగించాం..



దామరచర్ల శివారులోని ప్రభుత్వ భూమిలో వెలిసిన అక్రమ వెంచర్‌లో హద్దురాళ్లను తొలగించాం. ప్రైవేట్ భూముల్లో వెంచర్లు వేయాలంటేనే తప్పనిసరిగా గ్రామ పంచాయతీ అనుమతి పొందాలి. ప్రభుత్వ భూములను ఆక్రమించి వెంచర్లు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

– కె. వాసుదేవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి, దామరచర్ల

క్లుప్తంగా

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

నిడమనూరు : మండలంలోని జూలకంటివారిగూడెం గ్రామానికి చెందిన పలువురికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం మార్కెట్ చైర్మన్ సత్యం అందజేశారు. గ్రామానికి చెందిన వెంకయ్యకు రూ.46వేలు, సంద్రాల జానమ్మకు రూ.28వేలు, బొబ్బ భిక్షం రెడ్డి రూ.21 వేలు, మశిముక్కు సంధ్యాకు రూ.24 వేలు మంజూరయ్యాయి. ఈ కార్యక్రమంలో ముంగి శివమారయ్య, కొండా శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా నవ్య

గుర్రంపోడు : మండల సమాఖ్య నూతనం కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. 39సంఘబంధాలకు 30సంఘాలు ఎన్నికల్లో పాల్గొన్నారు. మాజీ అధ్యక్షురాలి తరి ఉమారాణి అధ్యక్షతన నిర్వహించిన ఎన్నికలో మండల సమాఖ్య అధ్యక్షురాలిగా పర్సనబోయిన నవ్య, కార్యదర్శిగా నక్కబోయిన చందన, కోశాధికారిగా పల్లె పావని, ఉపాధ్యక్షురాలిగా బుడిగపాక నవ్య, సంయుక్త కార్యదర్శి గోగు రేణుకలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం పూరి పక్క యాదయ్య, సీసీలు శేఖర్, రాజేశ్వరి, అకౌంటెంట్ పద్మ, ఆపరేటర్ సంధ్యారాణి పాల్గొన్నారు.

క్రీడలు స్నేహభావం పెంపొదింస్తాయి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : క్రీడలు గ్రామీణ యువతలో స్నేహభావం పెంపొందిస్తాయని ఎస్ఐ వీర శేఖర్ అన్నారు. శుక్రవారం ఫ్లడ్‌లైట్ల వెలుతురులో మండలకేంద్రంలో క్రీడాపోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీలతో యువకుల్లో నాయకత్వ లక్షణాలు ఏర్పడతాయన్నారు. పండుగల సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహించడం మంచి సాంప్రదాయమన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ శాగం నాగిరెడ్డి, పెద్దిరెడ్డి, కాంసాని సాంబశివారెడ్డి, శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

నిడమనూరు ఎస్ఐగా సురేష్



నిడమనూరు : నిడమనూరు ఎస్ఐగా సురేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నకిరేకల్ నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. స్థానికంగా విధులు నిర్వహిస్తున్న జె. గోపాల్‌రావు బదిలీ అయ్యారు. చట్టాల పరిరక్షణలో తన వంతు విధులు నిర్వరిస్తానని ఎస్ ఐ సరేష్ చెప్పారు.

విద్యార్థులకు జీవన నైపుణ్యాలపై అవగాహన

మిర్యాలగూడ : దామరచర్ల మండలం బొత్తలపాలెం ఆదర్శ పాఠశాలలో శుక్రవారం 21వ శతాబ్దం జీవన నైపుణ్యాలపై విద్యార్థులకు అవగాహన సదస్సును ప్రిన్సిపాల్ పోతురాజు నరహరి ఆధ్వర్యంలో నిర్వహిచారు. ఈ సందర్భంగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పెసర ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుర్ర కృష్ణకాంత్ నాయక్, ఎంఈఓ బాలాజీనాయక్‌లు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే వినడం, మాట్లాడడం, చదవడం, రాయడం అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను, హుస్సేన్, ప్రసాద్, బబ్లు, యాదగిరి, రవికాంత్, సమీనా, రాము, రాంబాబు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువవికాసం దరఖాస్తుల స్వీకరణ

నిడమనూరు : రాజీవ్ యువవికాసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ బోనగిరి రమేష్ తెలిపారు. వరుస సెలవులు, ఆదాయ ధ్రువీకరణ సవరణ, వంటి అంశాలతో శుక్రవారం 70కి పైగా దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఇప్పటివరకు 145 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. దరఖాస్తుదారులకు ఎటువంటి సందేహాలు ఉన్న ప్రత్యేక కౌంటరును సంప్రదించవచ్చని తెలిపారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం

నిడమనూరు : చట్టాలపై విద్యార్థి దశ నుంచి అవగాహన ఉండాలని ఏఎస్ఐ జోజి సూచించారు. మండలకేంద్రంలోని లిటిల్ ఏంజిల్స్ పాఠశాలలో విద్యార్థులకు చట్టాలు, క్రమశిక్షణ గల పౌరుడిగా ఎదగాలన్న అంశాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఏఎస్ఐ జోజి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్, రోడ్డు భద్రత, చట్టాలపై అవగాహన ఉండాలన్నారు. గుట్కా, పాన్ మసాలాలకు అలవాటుపడవద్దని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కందగట్ల ధన్వంతరీ బాబు, పాల్గొన్నారు.

కుంభం రాములు సేవలు మరువలేనివి

డిండి : మండల పరిధిలోని కందుకూరు గ్రామానికి చెందిన సీపీఐ నాయకుడు కుంభం రాములు పార్టీకి అందించిన సేవలు మరువలేనివని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం కందుకూరులో ప్రథమ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన స్థూపం వద్ద ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు వెంకటరమణ, రైతు ఎండీ మైనొద్దీన్, కనకాచారి, సహాయ కార్యదర్శి శైలేష్, ఆంజనేయులు, పాల్గొన్నారు.

భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

దేవరకొండ : ప్రతి ఒక్కరూ తమలో ఉన్న భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని మద్దెలమ్మ దేవాలయం సమీపంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన బంగారు గండి మైసమ్మ తల్లి విగ్రహాన్ని ఆయన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడారు. అందరిపై అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా భక్తులకు మహాన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం దేవరకొండ పట్టణంలో నూతనంగా నిర్మించిన యాదవ సంఘం భవనాన్ని వారు ప్రారంభించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన పట్టణ యాదవ సంఘం అధ్యక్షుడు నల్లగాసు విజయ్‌కుమార్‌తో పాటు సభ్యులను సత్కరించారు. ఈ కార్యక్రమ ంలో మాజీ ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్, విజయ్‌కుమార్, కాసం వెంకటేశ్వ ర్లు, ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్, లొడంగి గోవర్ధన్, సుధాకర్, నక్క వెంకటేష్ యాదవ్, ఆలంపల్లి నర్సింహ, మేకల శ్రీనివాస్‌యాదవ్, పున్న వెంకటేష్, దూదిపాళ్ల రేఖశ్రీధర్‌రెడ్డి, నేతాళ్ల వెంకటేష్, దూదిపాళ్ల వేణుధర్‌రెడ్డి, ముక్కమళ్ల వెంకటయ్య, బొడ్డు గోపాల్, యాదవ సంఘం నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



మైసమ్మ తల్లి విగ్రహావిష్కరణలో పాల్గొన్న శాసనమండలి చైర్మన్, ఎమ్మెల్యే, తదితరులు

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

- సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

మిర్యాలగూడ టౌన్ : లయన్స్‌క్లబ్ అందిస్తున్న సేవలు అభినందనీయమని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మేరెడ్డి రామచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయంలో లయన్స్‌క్లబ్, రైస్ మిల్లర్స్‌ల సహకారంతో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరోద్యగు యువతకు అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. లయన్స్ క్లబ్, రైస్ మిల్లర్ల సహకారంతో పాటు లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ కెఎస్ ప్రసాద్ మనువడు ఇవాన్స్ పుట్టిన రోజు సందర్భంగా తన వంత సహకారం అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. పట్టుదలతో చదివి ఉన్నత స్థానాల్లో వెళ్లాలన్నారు. చాలా మంది గ్రంథాలయాల్లో చదివి అనేక మంది ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ హరిబాబు, సీనియర్ వేద పండితులు రాఘవాచార్యులు, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు యనగండ్ల లింగయ్య, ట్రెజరరీ బీఎం నాయుడు, తెలంగాణ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్, వెంకటేశ్వర్‌రావు, మురహరి, భాగ్యలక్ష్మి, సైదులు, వెంకటేశం, సింగ్ రాంబాబు, రాంరెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, విజయభాస్కర్, గ్రంథాలయ అధికారిని తారకేశ్వరీ పాల్గొన్నారు.



యువతకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

ఐకేపీ కేంద్రాల్లోనే మద్దతు ధర



హాలియా : శ్రీనాథపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఆర్డీఓ శేఖర్‌రెడ్డి

హాలియా : రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఐకేపీ కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని డీఆర్డీఓ శేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అనుముల మండలంలోని శ్రీనాథపురం, రామడుగు పులిమామిడి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రాంభించి మాట్లాడారు. లారీలు, గన్ని సంచుల కొరత ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎం అరుణ్‌కుమార్, ఏపీఎం కళావతి, ఏఓ సరిత, ఎస్ఆర్‌పీ రేణుక, సీసీ సైదయ్య, వీఓఏఎస్‌లు, అధ్యక్షురాలు, పీపీసీ కమిటీ సభ్యులు, గ్రామ రైతులు ఉన్నారు.

ఐకేపీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

వేములపల్లి : మండలంలో ఏర్పాటు చేసిన ఐకేపీ కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ పుష్పలత అన్నారు. శుక్రవారం మండలంలోని ఆమనగల్లు, లక్ష్మీదేవిగూడెం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తరలించి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వల్లంపట్ల ఝాన్సీ, సీసీ రమణ, నాయకులు మాలి కాంతారెడ్డి, సత్తిరెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

త్రిపురారం : మండలంలోని మాటూర్ గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఆరుగురు విద్యార్థులు గురుకుం ఐదో తరగతి ప్రవేశ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చారు. దీంతో శుక్రవారం ఎంఈఓ రవి పాఠశాలను సందర్శించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రమశిక్షణతో కూడిన నైపుణ్యాలను సమర్థంగా అమలు చేస్తున్నామన్నారు. ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను ముందస్తు చెల్లింపుపై రాయితీ

మిర్యాలగూడ టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్ను ముందుగా చెల్లిస్తే ఐదుశాతం రాయితీని కల్పించదని, అధికారులు పన్ను వసూళ్ల లక్ష్యం పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ అన్నారు. శుక్రవారం తన ఛాంబర్‌లో నిర్వహించిన వార్డు ఆఫీసర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వార్డు ఆఫీసర్లు 90శాతం వడ్డీ రాయితీపై ఏ విధంగా పన్ను వసూలు చేశారో అదేవిధంగా ఐదు శాతం రాయతీపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వార్డుల్లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీలో కూడా వార్డు ఆఫీసర్లు భాగస్వాములు కావాలన్నారు. ప్రభుత్వం అమలు చేసిన రాజీవ్ యువ వికాసం పథకం కింద ఆన్‌లైన్‌లో నమోదు చేసిన ఫారాలను తీసుకునేందుకు మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రయంలో మున్సిపల్ డీఈఈ వెంకన్న, టీఎంపీ పాతేపాక బక్కయ్య, ఆర్ఓ జ్ఞానేశ్వరీ, టీపీఎస్ అంజయ్య, ఆర్ఐలు సాజీ, సాంబయ్యలతో పాటు పలువురు వార్డు ఆఫీసర్లు తదితరులున్నారు.



రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల ప్రత్యేక కౌంటర్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల్ కమిషనర్

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

చింతపల్లి : పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అధికారులతో కలిసి శుక్రవారం ప్రారంభించి, లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు ప్రక్రియను వేగవంతం చేస్తామన్నారు. అనంతరం కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అలివేలు సంజీవ రెడ్డి, మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగభూషణం, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్, పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో రూ.15లక్షలతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు శుక్రవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం సన్న బియ్యాన్ని రేషన్‌కార్డుదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వేమన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వేణుధర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రేఖశ్రీధర్‌రెడ్డి, ఎంఏ.సి రాజ్ ఖాన్, శ్రీనివాస్‌యాదవ్, యుగేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, పీడీ రాజ్‌కుమార్, ఎంపీడీఓ బాలరాజరెడ్డి, తహసీల్దార్ అన్వర్ హుస్సేన్, డిప్యూటీ తహసీల్దార్ ప్రశాంత్, డీటీఎస్ఓ శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : మండల కేంద్రంలోని రేషన్ దుకాణంలో సన్నబియ్యం పంపిణీ దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ శుక్రవారం ప్రాంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ పేద ప్రజలకు వరంలాంటిదన్నారు. అనంతరం కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రమౌళి, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, కాంగ్రెస్ నాయకులు, తదితరులున్నారు.

సన్నబియ్యం పంపిణీ

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలో పలు రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. శాంతినగర్‌లోని 40వ షాపులో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, 23వ షాపులో మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, సీహెచ్ యాదగిరిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టిముక్కుల లక్ష్మణ్, తెడ్ల కిరణ్‌కుమార్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఈశ్వరాచారి, జాన్‌ఖాన్, వెంకటేశ్వర్లు, నాగరాజు, నాగరాజు, తాళ్ల వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం అందించే సన్న బియ్యం పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆ పార్టీ కాంగ్రెస్ నాయకులు ఆరీఫ్, అమృతరెడ్డిలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని 23, 24, 39 వార్డుల్లో సన్న బియ్యం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు చాంద సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మండలంలోని గోన్యతండాలో శుక్రవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలునాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ ప్రసాద్, డీలర్ల సంఘం అధ్యక్షులు నాగేశ్వర్‌రావు, డీలర్ దేశ్యానాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాడుగులపల్లి : మండలంలోని కుక్కడం, తోపుచర్ల, సీత్యాతండా గ్రామాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం డిప్యూటీ తహసీల్దార్ కత్తుల సైదులు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తిరుమలస్వామి, పంచాయతీ కార్యదర్శులు షేక్ ఇస్రత్ భేగం, బొల్లెపల్లి సురేశ్, నాయకులు పురుషోత్తంరెడ్డి, పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీ చరిత్రాత్మకం

నాగార్జునసాగర్ : ప్రజాపంపిణీ వ్యవస్థలో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే చరిత్రాత్మకమని జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి అన్నారు. శుక్రవారం నందికొండలోని హిల్‌కాలనీ, పైలాన్‌కాలనీలో సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగయ్య, వేణు, బాలాజీనాయక్, మాజీ కౌన్సిలర్ మంగ్తానాయక్, చిన్ని, జనార్ధన్, యోహాను పాల్గొన్నారు.

హాలియా : మండలంలోని నాయుడుపాలెం రేషన్ దుకాణంలో ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు తెలగంశెట్టి విజయ రామారావు, మాజీ ఎంపీటీసీ రమావత్ సర్దార్ నాయక్, మూడావత్ లక్ష్మణ్ నాయక్, కందుల మధుసూదన్‌రెడ్డి, చిరంజీవి, వడిత్య వల్లి తదితరులు ఉన్నారు.

చందంపేట : సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ముక్కమల వెంకటయ్య అన్నారు. శుక్రవారం నేరెడుగొమ్ము మండల కేంద్రంలో రేషన్ షాపు వద్ద ప్రజలకు సన్న బియ్యం ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బిక్కునాయక్, ఎంపీడీఓ శ్రీధర్, డీలర్ శంకరయ్య, యాదగిరి, ఎస్ఐ సతీష్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.



చింతపల్లి : సన్నబియ్యం పంపిణీ చేస్తున్న దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్



నాగార్జునసాగర్ : సన్న బియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ లింగారెడ్డి

రైతులకు మద్దతు ధర అందించాలి



యాద్గార్‌పల్లి రైస్ మిల్లుల వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న రైతు సంఘం నాయకులు

మిర్యాలగూడ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుంచి మిర్యాలగూడ మిల్లులకు వస్తున్న ధాన్యాన్ని అడ్డుకొని ఇక్కడి రైతులకు మద్దతు ధర అందేలా చూడాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు ఆరోపించారు. శుక్రవారం మండలంలోని యాద్గర్‌పల్లి శివారులోని రైస్ మిల్లుల వద్ద రైతులతో కలిసి ఆంధ్ర నుంచి వస్తున్న లారీల ను అడ్డుకొని వాటి ఎదుట నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్టం నంద్యాల, కర్నూలు ప్రాంతాల నుంచి మిర్యాలగూడ పరిసర ప్రాంతాల్లో ఉన్న రైస్ మిల్లులకు వందల సంఖ్యలో ధాన్యం వస్తుందని దీని వల్ల సాగర్ ఆయకట్టు ప్రాంతంలో రైతులు పండించిన ధాన్యానికి రైస్ మిల్లర్లు మద్దతు ధర ఇవ్వడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు వెంటనే ఇతర ప్రాంతాల నుంచి లారీల ద్వారా వచ్చే ధాన్యాన్ని అడ్డుకొని మిర్యాలగూడ ప్రాంత రైతులకు మద్దతు ధర అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట రైతులు కొండయ్య, శ్రీనివాస్, వీరయ్య, ఇద్దయ్య, రామచంద్రు, వెంకటయ్య, వీరస్వామి, గణేష్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్లు బహూకరణ



కంప్యూటర్లు బహుకూరిస్తున్న పూర్వ విద్యార్థులు

హాలియా : మండలంలోని చింతగూడెం ఉన్నత పాఠశాలలో పదోతరగతి పూర్తి చేసుకొని వెళ్తున్న విద్యార్థులు తాము చదివిన పాఠశాలకు గుర్తుగా రెండు కంప్యూటర్లును శుక్రవారం పాఠశాలకు అందజేశారు. రూ 40వేలు విలువగలిన కంప్యూటర్లను బహుకరించిన విద్యార్థులను పాఠశాల హెచ్‌ఎం అబ్బిరెడ్డి వేమారెడ్డి అభినందించారు. కార్యక్రమంలో గడ్డం శ్యాంప్రసాద్, ఎండీ పాషా, పురం వెంకటయ్య, పేర్ల వెంకటేశ్వర్లు, దూసరి మధు, ఉమాదేవి, ఎండీ మోహినుద్దీన్, సుజాత, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

మిర్యాలగూడ టౌన్ : ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతుందని మండల విద్యాశాఖాధికారి బాలునాయక్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని గాంధీపార్క్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కురువనాయక్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చంద్రమ్మ, పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రాల కోలాట ప్రదర్శన ప్రారంభం

తిరుమలగిరి (నాగార్జునసాగర్) : శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా తిరుమలగిరి మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన రెండు తెలుగు రాష్ట్రాల మహిళా కోలాట ప్రదర్శనను ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి శుక్రవారం రాత్రి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. గత కొన్నేళ్లుగా శ్రీరామనవమి సందర్భంగా మహిళా కోలాట ప్రదర్శన నిర్వహించడం గ్రామస్తుల ఐకమత్యానికి నిదర్శనమని అన్నారు. ఫ్లడ్‌లైట్ల వెలుగులో అర్ధరాత్రి వరకు కొనసాగాయి. అనంతరం ఎమ్మెల్సీని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మెన్ శాగం నాగిరెడ్డి, నాయకులు శాగం పెద్దిరెడ్డి, కాంసాని సాంబశివారెడ్డి, , శాగం శ్రవణ్‌కుమార్‌రెడ్డి, వీరారెడ్డి, సైదులు, పసుపులేటి కృష్ణ, శ్యాంసుందర్ రెడ్డి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో కోలాట ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఎంసీ కోటిరెడ్డి

విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

మిర్యాలగూడ టౌన్ : నూతన జాతీయ విద్యావిధానంతో కేంద్రం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి. సుబ్బారావు అన్నారు. శుక్రవారం మిర్యాలగూడలో ఈనెల 5న డీటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే విద్యా సదస్సు కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. శాస్త్రీయ విద్య పిల్లలందరికీ సమానమైన నాణ్యమైన ఉచిత విద్య కామన్ స్కూల్ విధానం ద్వారా ప్రభుత్వం అందించాలన్నారు. డీటిఎఫ్ నేత గణేష్ అతని సహచరి ఉపాధ్యాయురాలు కె. ప్రమీల పదవి వీరమణ సందర్భంగా నిర్వహించే ఈ సదస్సును విజయవంతం చేయాలని కోరారు. అదే విధంగా 'సమాఖ్య విధానం– విచ్చిత్తి కేంద్రం దూకుడు' అనే అంశంపై వీక్షణం ఎడిటర్ ఎన్ వేణుగోపాల్, సంక్షోభంలో విద్యారంగం–ఉపాధ్యాయుల తాత్విక దృష్టి కోణం₹ అనే అంశంపై వీరసం సీనియర్ నేత సీఎస్ఆర్ ప్రసాద్‌లు ప్రసంగిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి మోహన్‌రావు, గోపి, సయ్యద్ బాబా, సైదులు, బిక్షమయ్య, ప్రజా సంఘాల ఐక్య వేదిక కన్వీనర్ రామయ్య పాల్గొన్నారు.



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సుబ్బారావు, తదితరులు

కార్మికులకు వేతనాలు చెల్లించాలని వినతి

డిండి : గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు పెండింగవేతనాలు చెల్లించాలని శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ శివానందానికి కార్మికులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయం ఎదుట కార్మికులు నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్మికులకు ప్రతినెల జీతం అందకపోవడంతో వారి జీవనానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీల్లో మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు బూషిపాక లింగమయ్య, గ్రామపంచాయతీ కార్మికుల మండల ఆధ్యక్ష కార్యదర్శులు జవహర్ లాల్, లాబాను, దావీదు, బుచ్చయ్య, భారతి, సుజాత, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు

ప్రవీణ్ హత్యకు నిరసనగా శాంతి ర్యాలీ

హాలియా : ఆంధ్ర ప్రదేశ్‌లో పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్యకు నిరసనగా సాగర్ నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు నందాల్య ఎలీషారావు ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ హాలియా ప్రధాన సెంటర్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా నంద్యాల ఎలీషారావు మాట్లాడుతూ ప్రవీణ్ కేసులో నిజాలు బయటికి తీసి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనరల్ సెక్రటరీ పాస్టర్ లక్ష్మారెడ్డి, ట్రెజరర్ ఏసుచరణ్, పాస్టర్లు సూర్యానారాయణ, సామేల్, జైపాల్, యాకిన్, రవికుమార్, అభిషేక్ రాజు, డేవిడ్ నాయక్, చందు, బాలునాయక్, డేవిడ్, ఏసన్న, సైదులు, బొజ్జ రాజు, ప్రభాకర్, పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

పెద్దవూర : ప్రభుత్వ మెనూను సక్రమంగా అమలు చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్, కస్తూరిబా గాంధీ గిరిజన బాలికల విద్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు పట్టికలను పరిశీలించి మాట్లాడారు. వంట గది, స్టోర్ రూం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ వేడిగా ఉన్నప్పుడే భోజనాన్ని వడ్డించాలని పేర్కొన్నారు. మెనూ పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట మండల విద్యాధికారి తరి రాములు, ఆర్ఐ దండ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఓ జ్యోత్స్న తదితరులు ఉన్నారు.